# ఓదెల మల్లన్న ఆలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు





ఆలయంలో కేటీఆర్ పేరిట అర్చనలు పూజలు.

**'గిఫ్ట్ ఏ స్మైల్' కింద ఆలయానికి ఏసి అందజేసిన ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్.**

**రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా...**

**అగ్నిధారన్యూస్ ఓదెల**

శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రసిద్ధ శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందడుగు వేయాలని స్వామివారిని వేడుకున్నారు.

**ఆలయానికి రూ. 50 వేల విలువైన ఏసి అందజేత**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా.. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ . తన తల్లి కీర్తిశేషులు గంట కొమరమ్మ ట్రస్ట్ పేరిట రూ. 50 వేల విలువైన ఎయిర్ కండీషనర్ ను ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ఈవో సదయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ.. ఆలయానికి వచ్చే భక్తులకు పూజారులకు,ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ విరాళం అందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ ఆశీస్సులతో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ప్రజలు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ పట్టం కట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఘనంగా జన్మదిన వేడుకలు కేక్ కటింగ్:**

ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. భక్తులకు ప్రసాదాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డితో పాటు సర్పంచులు కనికి రెడ్డి సతీష్, గ్యారవేన విజయ-నాగరాజు, మధ్యవేన రవి యాదవ్, జీల రాజు యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు ఆళ్ల రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్య, పోతుగంటి రాజు, ఐ రెడ్డి కిషన్ రెడ్డి, చింతం వెంకటస్వామి, బోడగుంట నరేష్, తీర్థాల కుమార్, మేడగొని శ్రీకాంత్, రాచర్ల కుమార్, సూత్రాల శ్రావణ్, మద్దెల శ్రీనివాస్, అంజిరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంచర్ల గ్రామంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జూలై 24 భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేశారని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి ప్రజాదరణ పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని కేటీఆర్ నిర్ణయించుకోవడం ఆయన ప్రజల పట్ల ఉన్న బాధ్యతను చాటుతుందని అన్నారు. నేటి యువతకు కేటీఆర్ స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలుస్తున్నారని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి , వార్డ్ నెంబర్ చిన్నారెడ్డి, గువ్వ మాధవులు, సాయిరెడ్డి, తిరుమల్ రెడ్డి, బి రాజు, జీ లక్ష్మణ్, జి చెన్నయ్య, డాక్టర్ శ్రీనివాస్, వెంకటయ్య, అంజి, సవారి శ్రీను, ఎండి రఫీ, వి చారి, బి శ్రీను, శ్రీను జీ బాలయ్య, పి రామచందర్, వెంకటయ్య, గోవిందు, కన్న, కాశీం, సుధీర్, నరేష్, అనిల్, టిఆర్ఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు బహిరంగ వేలం

**డీపీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సి ఐ బధ్య నాథ్ చౌహాన్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్, పట్టణంలో అక్రమ మద్యం తయారీ, రవాణా, నిల్వ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని డీపీఈఓ (ఫ్యూచర్ సిటీ) శ్రీనివాస్ రెడ్డి స్థానిక సిఐ బధ్య నాథ్ చౌహాన్ తెలిపారు. ఆమనగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో నమోదైన వివిధ ఎక్సైజ్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను శుక్రవారం బహిరంగ వేలం ద్వారా విక్రయించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రంగారెడ్డి డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర రూ.89 వేలతో పోలిస్తే వేలంలో అత్యధికంగా రూ.1,22,130 ధర లభించడం సంతోషకరమని పేర్కొన్నారు.



అనంతరం 34 ఎక్సైజ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 88.7 లీటర్ల నాటుసారా, 3,283 కిలోల నల్ల బెల్లం, 348.4 కిలోల అల్లం, 4.1 లీటర్ల మద్యం, 5.2 లీటర్ల బీరును అధికారుల సమక్షంలో ఆమనగల్ చెరువులో ధ్వంసం చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రమ మద్యం తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను నిర్వీర్యం చేయడం ద్వారా ఇలాంటి కార్యకలాపాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి అక్రమ మద్యం కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వెంటనే ఎక్సైజ్ శాఖకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎక్సైజ్ సీఐ, డీటీఎఫ్ ఫ్యూచర్ సిటీ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సి ఐ బద్యనాథ్ చౌహాన్, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఎస్ఐ అరుణ్ కుమార్, ఎస్ఐ స్వప్నతో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఉపాధి మార్గాన్ని ఎంచుకోవడం సుపరిచితం




**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో చింతకాయల రాము, రవి, రాఘవేందర్ గౌడ్, ఇరువురు మిత్రులు కలిసి గ్రామంలో నూతనంగా ఆర్ ఆర్ చాయ్ అడ్డ, టిఫిన్ సెంటర్, బిర్యాని పాయింట్, ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా మాజీ ఉప సర్పంచ్ అజీజ్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలోని యువత ఉపాధి రంగాన్ని ఎంచుకోవడం అభినందనీయం అని వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో, గ్రామ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, ఆఫ్తాబ్,తది తరులు పాల్గొన్నారు

# ఆరవ రోజు భక్తిశ్రద్ధల మధ్య శ్రీకృష్ణ కాలచక్రం విశ్వశాంతి మహాయాగం

**చండీ హోమంలో పాల్గొన్న అశేష భక్త బృందం**

**ఆర్య వైశ్య సంఘం నాయకులు రమేష్ బాబు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు విశేష చండీ హోమం మరియు నక్షత్ర శుక్ర గ్రహ హోమము లో బక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం 5 గంటలకు కోటి కుంకుమ అర్చన లక్ష గాజుల అర్చన కోటి పుష్పార్చన వెండి పుష్పార్చన లో భక్తులు పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో



భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, పాపి శెట్టి శ్రీనివాసులు,గోవిందు కృష్ణయ్య, మనోహర్, రామస్వామి, దారమోని గణేష్,సురేష్, సంతోష్,మధు, ఆర్య వైశ్య సంఘం నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి తో ఎదగడం అభినందనీయం



**మెడికల్ షాప్ ప్రారంభించిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,యువత స్వయం ఉపాధి తో ఎదగడం అభినందనీయం అని ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిర్వాహకులు మద్దూరి శ్రీనివాసులు పాపిశెట్టి రాముని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శాంతినగర్ కాలనీలో ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ తో పాపిశెట్టి రాము చేయుతనందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిళ్ల జగన్. ఉప్పుల రాములు. పూసల సత్యం. మద్దూరి రమేష్. నాగిళ్ల యాదయ్య. నాగిళ్ళ అమర్. ఖాదర్. రామన్న మిత్రమండలి నాయకులు శ్రీను నాయక్. భుజంగం తదితరులు ఉన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలకు ముఖ్య అతిథిగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు శ్రీశైలం, ఎడ్మ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు,మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్ ,వార్డ్ సభ్యులు కిషోర్, నరేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, రమేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ దుస్తుల పంపిణీ.



**అందజేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో నివ్ గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్టు మరియు దుస్తువుల పంపిణీ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో, ఇంచార్జ్ ఎంపీవో గిరి గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, పసునోజు వాణి పురుషోత్తం, గోసుల కొండల్,ముదికొండ కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, మరిపల్లి మంజుల శ్రీను,జంగిలి సునీత ఆనంద్, పిల్లి దేవేందర్, శిరుశనగండ్ల శేఖర్, గోపిరెడ్డి రఘు,రేవల్లి శోభ రాజు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిధార

# గట్టిపలపల్లి గ్రామంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలలోని గట్టిప్పల పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కలవకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన కళ్యాణ్ కృష్ణాజి అనారోగ్యంతో బాధపడుతున్నారు విషయం తెలుసుకొని గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ ధ్వారా 13000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమములో తలకొండపల్లి మండలం బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు



కానుగుల జంగయ్య, మండల కృష్ణయ్య, శరత్ చంద్ర శర్మ,సాధిక్, జోలం విజేందర్, శ్రీశైలం,అనంత రాములు, కృష్ణ,బండ చంద్రయ్య, కొండల్, కృష్ణయ్య, వెంకటయ్య,ఇట్యాల నిరంజన్,ఈధమయ్య, పెద్దయ్య, రవీందర్, పురుషోత్తం, బాలయ్య,లింగం యాదవ్, రామకృష్ణ, సైదులు యాదవ్, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ట్స్పీసేయు ఆధ్వర్యంలో జన జాగరణ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

ప్రభుత్వ గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ట్స్పీసేయు ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జన జాగరణ కార్యక్రమం" పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ట్స్పీసేయు రాష్ట్ర నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ, ఈ జన జాగరణ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం పాత పెన్షన్ విధానం ఒపీఎస్ ద్వారా పెన్షన్ పొందే హక్కును సాధించడం అని తెలిపారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఒపీఎస్ పునరుద్ధరిస్తామని ప్రకటించిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో జూలై 30వ తేదీ సాయంత్రం 7:00 గంటల నుంచి 8:00 గంటల వరకు గజ్వేల్ పట్టణంలో నిర్వహించే జన జాగరణ కార్యక్రమంలో ప్రతి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే జన జాగరణ ముగింపు మహాసభలో కూడా ప్రతి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# సింగరేణిలో ఆదాని, అంబానీలు దొంగల్లా పడ్డారు

**కొత్త గనులు రాకపోవడానికి కేంద్ర విధానాలే కారణం : కూనంనేని సాంబశివరావు**

**31 డిమాండ్లతో సమ్మె నోటీసు..**

**చర్చలు విఫలమైతే ఆగస్టు 15 తర్వాత సమ్మె హెచ్చరిక**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

దేశంలో దొంగలు పడినట్లే సింగరేణిలో ఆదాని, అంబానీల రూపంలో కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. గోదావరిఖని జీఎం కార్యాలయ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సింగరేణి కార్మికుల కవాతు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్రలో ఎనిమిది దశాబ్దాలుగా ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తోందని, అలాంటి సంఘంలో కొనసాగడం కార్మికులకు గర్వకారణమని అన్నారు. సింగరేణి భవిష్యత్తు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్లమెంట్‌లో ఆమోదించిన ఎంఎండీఆర్ చట్టం కారణంగానే సింగరేణికి కొత్త గనులు రాకుండా పోయాయని ఆరోపించారు. ఆ బిల్లుకు అప్పటి టీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలిపారని పేర్కొంటూ, ఇప్పుడు కార్మికుల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని విమర్శించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కూడా సింగరేణికి కొత్త గనుల కేటాయింపులు నిలిచిపోయాయని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. ఈ నెల 28న యాజమాన్యంతో చర్చలు జరగనున్నాయని, అవి విఫలమైతే ఆర్ఎల్‌సీ నుంచి ఫెయిల్యూర్ రిపోర్ట్ తీసుకుని ఆగస్టు 15 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మికులు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఉప ప్రధాన కార్యదర్శి మద్ది ఎల్లాగౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. అంతకుముందు అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్‌రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రదర్శనగా జీఎం కాలనీ గ్రౌండ్‌కు చేరుకుని కార్మిక కవాతులో పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు కళాకారులు ఎజ్జ రాజయ్య, చీకటి అంజన్న, వై. లెనిన్ కార్మిక గేయాలతో పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో వై.వి.రావు, వీరభద్రం, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, బాజీ సైదా, గంధం సాంబశివరావు, మందల రాంచంద్రారెడ్డి, గౌతం గోవర్ధన్, కే. కనకరాజ్, కార్పొరేటర్ సూర్య, ఎం.ఎ. గౌస్, విజయలక్ష్మి, కన్నం లక్ష్మీనారాయణ, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను స్వాగతం పలికారు. అర్జీ-1, అర్జీ-2, అర్జీ-3 శాఖల కార్యవర్గ సభ్యులు, పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా రామగుండంలో సేవా కార్యక్రమాలు

**రక్తదానం, అన్నదానం, పండ్ల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ**

**తెలంగాణ సమాజం కేటీఆర్‌కు అండగా నిలవాలి: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

అగ్నిధార న్యూస్,(రామగుండం):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలో శుక్రవారం రోజంతా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రక్తదానం, అన్నదానం, పండ్ల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ, మొక్కల నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాసేవనే ధ్యేయంగా కేటీఆర్ నిరంతరం పనిచేస్తున్న నాయకుడని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే నాయకత్వం కేటీఆర్‌దేనని, తెలంగాణ సమాజం ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కేటీఆర్ ప్రత్యేక కృషి చేశారని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఐటీ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అలాగే రామగుండం నగర అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ పార్క్ ఏర్పాటును నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా జవహర్‌లాల్‌నగర్ దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో డయాలసిస్ రోగులకు ఆర్థిక సహాయం అందజేసి మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మ పరివార్ ఆశ్రమం, ఈశ్వర కృప ఆశ్రమం, తబిత ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి వృద్ధులు, నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. సేవా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో కౌశిక్ హరి, పీటీ స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, మూల విజయారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, మేకల సమ్మయ్య యాదవ్, కర్క పద్మజ, తోకల రమేష్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, ఈదునూరి శ్రీకాంత్, కిరణ్ జి, చింటూ, దొమ్మేటి వాసు, కనుకరాజు, సాజీదా, పద్మ, కర్రావుల రామరాజు, కోల సంతోష్, మధుకర్ రెడ్డి, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## తలకొండపల్లి మండల కేంద్రాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దుతాం



**ప్రతి ఇంటికి ఒక మొక్క నాటాలి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి చెట్టు' కార్యక్రమాన్ని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తలకొండపల్లి గ్రామాన్ని హరిత గ్రామంలో తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉప సర్పంచ్ నూకం కోటిశ్వర్ కార్యదర్శి సత్యం ,వార్డు సభ్యులు మల్లేశ్వరి జంగయ్య, జ్యోతి కిషోర్, వెంకటేష్ యాదవ్, తిరుమని రవి గౌడ్, రవికుమార్,ఎరుకలి దశరథ్, మల్లేష్, నర్సింహా, వాసు,శ్రీను చంద్రయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ద

## మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఊడల మల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి మృతురాలి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ కుటుంబాన్ని పరామర్శించి, 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం గ్రామానికి చెందిన యం డి.ఖలీల్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ అండగా ఉంటానని 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందించారు. అనంతరం మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య,గత కొంత కాలం పాటు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలసాని వెంకట చల్మారెడ్డి, కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్, వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి,అనురాధ జంగయ్య గౌడ్, సికిందర్ మాజీ వార్డు సభ్యులు అదిరాల వెంకటయ్య, తాండ్ర వెంకటయ్య,దున్న భాస్కర్, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు మార్గాల రవి, రాంరెడ్డి, పలుచ రామచంద్రయ్యా గౌడ్, పోలే రవి, మేకల పాండు,గంజి వజ్రం,ఖాజమైనుద్దీన్, రామస్వామి,సాబేర్,ఆవ తిరుపతయ్య,ఫక్రుద్దీన్, మేకల కుర్మయ్య,చెదురుపల్లి హరిక్రిష్ణ, మేకల స్వామి,అయ్యూబ్, ప్రేమ్ కుమార్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనశీగా మాజీ మంత్రి కెటిఆర్ జన్మ దిన వేడుకలు

**కేకు కట్ చేసిన సర్పంచ్ శేఖర్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొశీడ పల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి వర్యులు కల్వ కుంట్ల తారక రామారావు జన్మదినశీ సందర్భంగా స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఒకరికొకరు కేకు తినిపించుకొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,రవికుమార్, దశరథ,విఠల్ ,పాశీడు యాదవ్, రవి, రమేష్,మల్లేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండి ఓటర్ జాబితాలో ఓటు హక్కును కాపాడుకోవాలి

**పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలు ఎస్ ఐ ఆర్ పక్రియన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా వెన్నెముక వంటిదని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని వారు సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించబడకుండా అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి కమిటీలు, వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు తమ తమ పరిధిలో ఓటరు జాబితాలను పరిశీలించి కొత్తగా 18 సం॥నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడానికి ప్రత్యేకచర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఓటర్ల వివరాల్లో మార్పులు,చిరునామా సవరణలు,ఇతర సాంకేతిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని,ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి రాజకీయ కార్యకర్త బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని,అవసరమైన దరఖాస్తులు సకాలంలో పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరి నీ ఓటర్ జాబితాలో చేర్చాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం,

అగ్నిధారన్యూస్ సిద్దిపేట జిల్లా,



జగదేవపూర్ మండలం, వెంకటాపూర్ బి.జి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, యూనిఫార్మ్‌ల పంపిణీ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంను గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూ, చిన్నారుల విద్యకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సంక్షేమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గర్భిణీ స్త్రీలు సమతుల్య ఆహారం తీసుకుంటూ, వైద్యుల సూచనలు పాటించి తల్లి--బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీమతి మంగమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొద్దు నాయక్, ఉపాధ్యాయులు కర్ణాకర్, ఆశా వర్కర్ సునీత, వార్డు సభ్యులు బాలరాజు, మాధవి, యాదగిరి, మాజీ సర్పంచ్ మంజుల, గ్రామ పెద్దలు సత్తయ్య, పవన్, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధి, మహిళల ఆరోగ్యం, గ్రామ సంక్షేమమే గ్రామపంచాయతీ లక్ష్యమని, ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

